


# రాదారి బండి

గోపాలం

ఏనోట విన్నా అదే మాట! నాగన్న పోయాట్ట! నలుగురు నిలచినచోటల్లా నాగన్న ప్రసక్తే!

పాపం! మంచి ముండావాడు. నాగన్న పోయిన వార్త విని ఆ ఊళ్ళో కన్నీరు పెట్టని వారు లేరు. పసిపాప మొదలుకొని పండు ముసలమ్మ దాకా "పాపం నాగన్న పోయాట్ట" అని పరితపించిన వారే.

గంగిరెడ్డి పల్లె నుండి రైలు స్టేషనుకు పోయే బాటమ్మట నాగన్న కడసారిగా పయనిస్తూంటే - "ఎందరికో స్వాగతాలు చెప్పి మరెందరికో వీడ్కోలిచ్చిన నీకు వారంతా అంతిమ వీడ్కోలిస్తున్నారా నాగన్నా!" అంటూ గొల్లున గుండెలు బాదుకుందా బాట. బాటప్రక్క చెట్టుచేట్టూ తలలు వంచి తమ ఆప్తునికి అంతిమ వీడ్కోలిచ్చాయి.

* * *

నాగన్న కాబాట పుట్టుక బాగా తెలుసు. పుట్టలు త్రవ్వి, తుప్పలు కొట్టి, బాట కూర్చిన చేతుల్లో నాగన్న చేతులూ వున్నాయి. బాట పక్క ఆ కొమ్మ, యీ కొమ్మ పాతి అవి చిగిర్చి చిలవలూ, పలవలూ వేస్తే నాగన్న మనసంతో సంబర పడిందో నాగన్నకే తెలుసు. అందుకు సాక్షిభూతంగా విం బ్బ బాటకీ చెట్టుకీ తెలుసు. అవాడే గనక నాగన్న ఆప్యాయంగా పుంచకపోతే ఈనాడు తమ స్థితి ఇట్లా వుండేదా అని ప్రశ్నించుకొని బాట ప్రక్కన చెట్టు చెట్టూ కృతజ్ఞతగా నాగన్నను తమ చల్లని వస్త్రా జో కొట్టి దీవన లిస్తాయి.

ఆ చుట్టుపట్ల పాతిక పైగ్రామాలకు తల్లో నాలికలా గంగిరెడ్డిపల్లె. స్టేషనుకు పోవాలంటే గంగిరెడ్డి పల్లెల్లోంచి పోవాల్సిందే. పోలీసు ఠాణా నుంచి హెడ్‌కానిస్టేబులొచ్చినా, కోర్టునుంచివకీలు గారొచ్చినా, దివాణం నుంచి అమీను గారొచ్చినా గంగిరెడ్డి పల్లొచ్చి వూరి పెద్ద లింగరాజునో, వెలం దొర వెంకటరెడ్డినో, భూకామందు పళ్లయ్యశర్మనో పలకరించనిదే ప్రక్క పల్లెలో పాదం మోపడు. ఆ వూరి పరువే వేరు. ఆ ప్రతిష్ఠేవేరు.

ఆ పరువూ ప్రతిష్ఠా తనదే అన్నట్టు. పిదో పొంగిపోతాడు నాగన్న. అందుకే అతన్ని "పెద్ది నాగన్న" అని కూడా వ్యవహరించే వారు కొందరు.

నాగన్నకి గంగిరెడ్డి పల్లెకి పరిచయం చాలా పాతది. పల్లెమధ్యలో పాటి దిబ్బమీద రావిచెట్టు, ఆ చెట్టుప్రక్కన తాటాకుల గుడిసె. ఇదిగాక ఆ చుట్టుపట్ల "రాదారి బండి"గా పేరొందిన ఒంటెద్దు బండి ఆ బండిని లాగే బసవన్న. ఇవన్నీ అతని

గణితంతో గమ్మత్తులు:

# మీ పుట్టిన రోజు తెల్సా?

విజ్ఞానప్రగతి

ఏదైనా మీ పుట్టిన తేదీ యిస్తే ఏ రోజు పుట్టారో యిట్టే పట్టేయగలం. ముప్పయి, నలభై సంవత్సరాల క్రితం పాపం ఆదివారం పుట్టారో, శనివారం పుట్టారో ఎలా గుర్తుంటుంది? అందుకని ఒక్కసారి లెక్కవేసి చూసుకుంటండి. ఎన్ని వందల సంవత్సరాలైనా మీరుపుట్టి (!) ఈ లెక్క గ్యారంటీ. కావాలంటే లెక్కవేసిన తర్వాత అమ్మమ్మనో, తాతమ్మనో అడిగి 'కన్‌ఫర్మ్' చేసుకోండి అయితే ఒకటి ముఖ్యం. మీ పుట్టిన తేదీ సరైంది కావాలి. సరిఫికెట్లలో సహజంగా టోకున వందల మంది జూలైలో పుట్టినట్లు వేస్తారు. అప్పుడు ఈ క్రింది లెక్కదేం బాధ్యతలేదు. పెద్ద నాయకుల తేదీలు, వారాలు వుంటాయి. గనుక పరీక్ష చేసుకోవచ్చు. ఇక మన లెక్కలోకి వెళ్దాం.

ముందొక పాయింటు. సంవత్సరాల్లో లీపు సంవత్సరాలుంటాయి. ఇవి నాల్గుచేత భాగింపబడతాయి. ఉదాహరణకు 1963 లాంటివి. అపుడు లీపు నెల సంఖ్యలనే చూడవలసి వుంటుంది.

మన లెక్కకు ఉపపత్తి రెండు విషయాలు: అవి యివి:

1.

| నెల | సామాన్య నెల సంఖ్య | | లీపు సం॥ నె. స. |
|---|---|---|---|
| జనవరి | 6 | - | 5 |
| ఫిబ్రవరి | 2 | - | 1 |
| మార్చి | 2 | - | 2 |
| ఏప్రిల్ | 5 | - | 5 |
| మే | 0 | - | 0 |
| జూన్ | 3 | - | 3 |
| జూలై | 5 | - | 5 |
| ఆగస్టు | 1 | - | 1 |
| సెప్టెంబరు | 4 | - | 4 |
| అక్టోబరు | 6 | - | 6 |
| నవంబరు | 2 | - | 2 |
| డిసెంబరు | 4 | - | 4 |

2.

| వారము | వార సంఖ్య |
|---|---|
| ఆది | 1 |
| సోమ | 2 |
| మంగళ | 3 |
| బుధ | 4 |
| గురు | 5 |
| శుక్ర | 6 |
| శని | 0 |

ఇహ మీరు చేయవలసినవి:

1. ముందు మీ పుట్టిన తేదీ పూర్తిగా వేసుకోండి.

2. సంవత్సరాన్ని '28' చే భాగించండి. శేషం "క" అనుకోండి.

3. "క" ను '4' చే భాగించండి. చివరలో వచ్చినది "చ" అనుకోండి.

4. మీ పుట్టిన నెలకు నెల సంఖ్య పై పట్టికలో చూడండి. లీపు సంవత్సరమైతే లీపు నెల సంఖ్య చూడండి. ఇది "ట" అనుకోండి.

5. మీ పుట్టిన తేదీ (రోజువారీ) "త" అనుకోండి. క+చ+ట+త= "ఖ" అనుకోండి.

6. "ఖ" ను '7' చే భాగించండి. శేషం 'ప' అనుకోండి. 'ప' 1 2,3,4,5.6 గాని 'o' గాని రావచ్చు. ఆ అంకె రెండో పట్టిలో పుట్టిన రోజు విచ్చేస్తుంది గదా!!

ఓ ఉదాహరణ చూద్దాం.
తేదీ. 15-1-1965 అనుకుందాం.

```
28 ) 1 9 6 5 ( 70
     1 9 6
     ------
        05..............(క)

ఇపుడు  4 ) 5 ( 1........(చ)
           4
          ---
           1
```

మరియు 1965 లీపు సంవత్సరం కాదు. కనుక నెల జనవరికి నెలసంఖ్య పట్టికనుండి..'6'...(ట)
పుట్టిన తేదీ...15......(త)
క+చ+ట+త = 5+1+6+15=27
7 చే భాగించండి...శేషం...

```
7 ) 2 7 ( 3
    2 1
   -----
      6.........."ప"
```

రెండవ పట్టిక నుండి '6' శుక్రవారం పై మనుజుడు...సారీ...బాలుడు .... 15-1-65 అనగా శుక్రవారమునాడు పుట్టినన్నమాట!

మీరుకూడ ప్రయత్నించి చూడండి!!

—చందు సుబ్బారావు

---

నీతో బసవన్నను పలకరించాడు నాగన్న - "ఏం చెయ్యమంటావు బసవా! ఉంటే పెట్టనూ! ఈమధ్య నీ కడుపు మాడుస్తున్నాను. నా పాపం నన్ను తినేయ్యక మానదులే" బసవన్నా మౌనంగా కన్నీరు కార్చాడు.

"ఛ! పిచ్చోడా. ఇంతదానికే కన్నీళ్ళుపెట్టుకుంటావా! కాలం కలకాలం ఒకలాగేవుంటుందా! మంచిరోజులు రాకపోవు, మనకి కడుపునిండా బువ్వ దొరక్కపోదు. ఈ సారి చూడు. మనబండి బేరం దొరక్కపోయినా తిన్నగా వకీలుగారిని తీసుకొని కోర్టుకు వెళదాం" ఏదో అర్థమైనట్లుగా బసవడు తల ఆడించాడు. సర్కారు వారికి మొర పెట్టుకొందాం.

నాగన్న తృప్తిగా శ్వాసపీల్చి గుడిసెలోనికి నడిచాడు. ఆరోజు గంగిరెడ్డిపల్లెలో, ఒకళ్ళుకరనుకున్నారు. "ఈవేళ రాదారి బండి బాటెక్కలేదేమా" అని. ఆ మర్నాడు మరికొంతమంది అనుకొన్నారు "నాగన్నకు వంట్లోబాగులేదేమో! బండికట్టలేదు." అని. మూడోరోజు అంతాకలసి నిర్ధారణకొచ్చారు - "నాగన్న వంట్లోనలతగావుండివుంటుంది. లేకపోతే బండిబాటమొక్కకపోదేమో!' అని నిర్ధారణకొచ్చిన పెద్దలంతా నాగన్నను చూడ్డానికి బయలుదేరారు.

గుడిసెముందు పెద్దలంతాచేరి "నాగన్నా! అని పిలిచారు ముక్తకంఠంతో. సమాధానం లేదు. రెండో మారు మూడో మారు ఎన్నిమార్లు పిలిచినా సమాధానం లేదు. అప్పటికే విసిగిన పెద్దలంతా తలుపునెట్టి ఆత్రంగాలోని కడుగుపెట్టారు. అంతే! నిర్ఘాంతపోయారు చూడరాని దృశ్యం చూసినట్లు. అందరి కళ్లు చెమర్చాయి.

"నాగన్నా" అంటూ గుండెలు బాదుకొన్నారు.

గుడిసె మధ్యలో చింకి చాపమీద నాగన్న వెల్లకిలా పడుకొని ఉన్నాడు. ఒక చేతిలో బండి తోలే రంగు రంగుల కొరడా కర్ర! రెండోచేతిలో బసవడి మెళ్ళో కట్టే మువ్వల పటకా! అంతిమ ఘడియల్లో కూడా అవే అతని ప్రియవస్తువులు.

నాగన్న కన్ను గుడిసెముండి బయట్నేరి ఎటో పోతూంటే ఏమర్థమయిందో యేమో లేసి నట్టువ తెచ్చుకొని గుండె లదిరేటట్లు రంకెవేశాడు బసవన్న. అదే బసవడు కడసారిగా వేసిన రంకె!

రావి చెట్టుక్రింద 'రా దా రి బ ం డి' బాధగా మూలిగింది.

(శ్రీ గోదావరీ మహాపాత్రో రచించిన ఒరియా కథానిక ఆధారంగా)

★